# జోక్యము చేసుకొను దేవుని కృప

## God's Intervening Grace

**పాఠ్యోద్దేశము:** ఆదాము అతిక్రమ ఫలితముగా కలిగిన శ్రమపడు సమస్యల నుండి క్రైస్తవులు విడిపించబడుటకు దేవుని కృపావరము స్వేచ్ఛను ఏలాగు ఇచ్చుచున్నదో చూపించుట.

**లేఖనము:** రోమా 5:12-21.

## ఉపోద్ఘాతము

మన గత పాఠము యొక్క రెండవ భాగముగా ఇది పరిగణింపబడవచ్చు ఎందు కంటే మనము అదే లేఖనములను ఉపయోగిస్తున్నాము. అయిననూ, ఇది విభిన్నమైన పాఠము అని మనము కనుగొందుము. జ్ఞాపకము చేసుకొనుము, ఆదాము "రాబోవు వానికి గురుతైయున్నాడని" పౌలు తెలియజేయుచున్నాడు (14వ వచనం). ఆదాము నేరము ద్వారా మానవుడు పతనమయిన సంగతిని మన గత పాఠములో చదివి యున్నాము. "రాబోవు వాని" ద్వారా దేవుని కృపను మనము పరిగణింపవలెనని కోరు చున్నాము. పాత నిబంధన ప్రజలకు హెబ్రీ భాషలో ఆయన మెస్సీయా అయి ఉండెను. అయితే అది క్రొత్త నిబంధన భాషయైన గ్రీకు భాషలో క్రీస్తుగా ఉండి యున్నది.

వ్యత్యాసములో తప్ప నిజముగా సరిపోలికలేదని పౌలు ఒక అరుదైన సరిపోలికను తెలియజేయుచున్నాడు. అందుకే పౌలు ఇలా చెప్పుట మనము కనుగొనెదము, "అయితే అపరాధము కలిగినట్లు కృపావరము కలుగలేదు" (15వ వచనం). 16వ వచనములో అదేవిధమైన వ్యతిరేఖ వ్యత్యాసమును తిరిగి చెప్పుచున్నాడు. "క్రీస్తునందు" ఉన్న దేవుని కృపకు సరిపోల్చుటకు వాస్తవముగా ఏమియు లేదు.

మానవుడు పతనమయినప్పుడు దేవుడు ఎల్లప్పుడు అతని అవసరతలను విస్తరింపజేస్తాడు. ఆదాము మరియు హవ్వ పాపము చేసిన వెంటనే జంతు బల్యర్పణ మరియు విశ్వాస న్యాయము స్థాపింపబడెను. ఈ కృపల ఫలితము కొద్ది శ్రేష్ఠమైన వాగ్దానములతో పాక్షికముగా సమాధానపరచునదైయుండెను. అయినప్పటికిని ఈ అంత్య దినములలో దేవుడు తన కృపను కురిపించినట్లుగా ఉండిన సమయము మరొకటి లేదు.

## పాఠము

మన వాక్యభాగములో, "ఆదామునందు" ఉన్న ప్రతి సమస్యకు దేవుని కృప విస్తరించునను దానిని గూర్చి పౌలు చెప్పుచున్నట్లు మనము గమనించగలము. అతడు ఈ విషయము బలమైనదిగా తయారుచేస్తున్నాడు, బహుశ ఎవరైనా పాపము చేసి మరింత కృపను పొందుకొనవలెనని ఆశిస్తారేమో అని అతడు పరిగణించియుండవచ్చు. "ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?" (రోమా 6:1).

మన వాక్యభాగములో 15వ వచనముతో ప్రారంభించెదము మరియు కృప మీద ఈ గొప్ప వర్తమానములో పౌలు నిర్మించిన ఒరవడిని అనుసరించెదము. మానవుని సమస్యలో దేవుడు యోగ్యము కాని వారి పట్ల కలుగు దయతో (కృప) జోక్యము చేసుకొనుచుండుటను మనము చూస్తాము. ఒకని తప్పిదము వలన అనేకులు చనిపోయెను అనునది సత్యము. పరిపక్వత చెందుచున్న ప్రజలందరు పాపులుగా మారి ఆత్మీయముగా చనిపోవుటకు ఉద్దేశించబడిరి అనునది సత్యము, కాని దేవుడు చాలా ప్రత్యేక వరమైన కృపతో జోక్యము చేసుకొనెను. 15వ వచనములో అతడు ఈ వరమును ప్రస్తావించెను, కాని దానికి పేరు పెట్టలేదు.

16వ వచనములో, కేవలము ఒక్క కార్యమును బట్టియే శిక్షావిధి వచ్చెనను వాస్తవమును అతడు ఒప్పుకొనుచున్నాడు. ఆ కార్యము తరువాత చాలా తప్పిదాలు వచ్చెను ఎందుకంటే మంచి చెడుల తెలివిని అందరు పొందారు. ఈ తెలివి పరిపక్వత కలిగిన మనస్సాక్షితో పనిచేస్తుంది. అతడు లేక ఆమెకు తెలిసిన మంచిని ఆ వ్యక్తి చేయని సమయములో, వారి మనస్సు /మనస్సాక్షి కోర్టును తమలో దాచుకుంటారు. అవమానభరితమైన పాపివలె తమ్మును తాము నిందించుకుంటారు (రోమా 2:14:15). అయిననూ, క్రైస్తవులకొరకు దేవుడు జోక్యము చేసుకొని చాలా ప్రత్యేకమైన ఈ వరమును అనుగ్రహించెను.

17వ వచనము వరకు ఆ వరమును పౌలు తెల్పుట లేదు. దయాసమృద్ధి అనేది యోగ్యత లేనప్పటికిని వచ్చుచున్నదని మరియు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటలో ఆ వరము ఫలితమునిచ్చుననియు మరొకసారి అతడు రూఢీగా చెప్పుచున్నాడు. దేవుని స్వంత నీతియను వరమునకు ఈ వరము ఏ మాత్రము తీసిపోనిది. ప్రజలు ముందుగా నీతిమంతులుగా ఎంచబడిరి, కాని ఎన్నో వెంబడించు కృపలతో మాత్రం కాదు. ఈ నీతియను వరము క్రీస్తునందున్నది. మరియు ఈ రోమా పత్రికలో నున్న అన్ని ఇతర ఆశీర్వాదములు జీవితములో ఏలుటకు మనల్ని అనుమతించును. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు సిద్ధాంతములోని అభివృద్ధి అనేది జంతు రక్తమునకు బదులు యేసు రక్తము పాపపరిహారార్థబలిగా మారుటయే (హెబ్రీ. 10:1-3). యేసు మన ప్రధాన యాజకుడు క్రైస్తవుల పాపపరి హారార్థబలి వలే తన స్వంత రక్తమును ఉపయోగించెను. దేవుడు మరియు మానవుడు సహవసించగలుగు సందర్భము కేవలము క్రీస్తునందు ఉన్నది. ఈ లోకంలో నమ్మకస్తులైన క్రైస్తవులు జీవించడానికి శాశ్వతమైన ఆత్మీయ కరుణాపీఠమును యేసు పాపపరిహారార్థబలి అనుగ్రహిస్తుంది. ఆయన మన మనస్సాక్షి యొక్క అవమానమును సహితము తుడిచివేయుటకు శక్తి కలిగియున్నది (హెబ్రీ. 9:9, 14).

ఏలుచుండు శక్తుల గూర్చి మన వాక్యభాగములో ఎక్కువ చెప్పబడెను. ఆదాము నుండి మోషే వరకు మరణము ఏలెను (14వ వచనం). దేవుని యొద్ద నుండి దూరమైన వారి మీద పాపము ఏలును (21వ వచనం). "క్రీస్తునందు" ఉన్న నీతి ద్వారా దేవుని దయాను గ్రహములు ఏలును. దేవుని నీతియను వరమును బట్టి క్రైస్తవుల జీవితములను ఇప్పుడు కృప పరిపాలించుచున్నది. కృప యొక్క ఏలుబడిని బట్టి మనము ఆశానిగ్రహమును కలిగియుండగలము (1 థెస్స. 5:4-8). యేసు మనలను నీతిమంతులుగా చేయుటకు నీతి చర్య ఒకటి జరిగెనని 18వ వచనం గుర్తు చేస్తున్నది. యేసు నీతివంతమైన జీవితము జీవించిన తరువాత మన కొరకు త్యాగ పూరితమైన బల్యర్పణగా మారుటకు ఆయనకు అవకాశము ఇవ్వబడెను. ఈ లోకములో క్రీస్తునందు అను పరిస్థితిని స్థాపించుటకు దేవుడ్ని ఇది అనుమతించెను (ఆయన స్వంత చట్టమును బట్టి) కాబట్టి దేవునితో సమాధానముగా జీవించుటకు మనము నీతిమంతులుగా తీర్చబడ్డాము. పరిశుద్ధాత్మ సన్నిధి చేత ఈ లోకములోనే ఇది ప్రారంభమగును (2 కొరింథీ. 13:14).

దేవుని గూర్చిన సత్యమును మానవాళి అణచివేసి వారు తమ దురాశలకు అప్పగించబడెనని రోమా పత్రిక 1వ అధ్యాయములో మనము నేర్చుకున్నాము. మరొక మాటలో "ప్రాచీన స్వభావము" అను దానిగా పాపము మారునంత వరకు ఆదాము స్వభావము ఆత్మీయ మానవుడ్ని అధిగమించెను. అంటే, దేవుని దగ్గరకు తిరిగి వచ్చుటకు దేవుని నీతియను వరము మనల్ని అనుమతించును (ఎఫెసీ. 4:22-24). అంతరంగ పురుషుడు ఇప్పుడు జీవితములో ఏలగలడు మరియు బాహ్యపురుషుని దురాశను అదుపుచేయగలడు (రోమా 13:14).

దేవుడు మన కొరకు జోక్యము చేసుకొను సహాయము మనకెంత అవసరమో 19వ వచనము ప్రస్పుటముగా తెలియజేయుచున్నది. మనము పాపులుగా చేయబడితిమి ఎందుకంటే మనము మంచి చెడుల తెలివిని పొందియున్నాము (రోమా 5:12). ఎల్లప్పుడు మంచిని ఎన్నుకోవటం సాధ్యమయితే అప్పుడు కొంతమంది ప్రజలు వారి స్వంత బలము చేత రక్షింపబడగలరు. ఇది సాధ్యము కాదు, కనుక ఇట్టి మార్చలేని స్థితిలో మనము ఉంటుండుగా, మనము ఒక శక్తి చేత అంటే మన స్వంత శక్తి కంటే గొప్ప శక్తి చేత నీతిమంతులముగా చేయబడవలసిన అవసరత ఎంతైనా ఉంది. "క్రీస్తునందు" మనము తిరిగి జన్మించితిమి. శరీర దేహములో ఇంకను మనము ఆ తెలివిని కలిగియున్నాము. మన స్వంత బలము చేత మనము నీతిగా ఉండుటకు మార్గము లేదు; కాబట్టి, దేవుడు మనలను నీతిమంతులుగా ఎంచును కనుక జీవితములో మనము ఏలగలము.

ధర్మశాస్త్రము వచ్చెను మరియు పాపము ప్రబలెను. కాని ఇది దేవుని కృపను అడ్డుకోలేదు (రోమా 7:13). మానవుని సమస్య అధికమవుతుండగా మరింత కృపను దేవుడు అందుబాటులో ఉంచెను. నిత్యత్వములో తన కుమారులవలె దేవునితో నివసించుటకు మనుష్యులందరు సృష్టించబడెనని జ్ఞాపకము ఉంచుకొనవలెను (రోమా 8:28, 30). మన జీవితములలో దేవుని ఉద్దేశము జరగకుండా ఆపునది ఏదైన సరే అది దేవుని నుండి వచ్చు కృపా ప్రళయములో కొట్టుకొనిపోయెను. మానవుడు పాపిగా ఉండుట ఆపలేడు, అలాగే ఒక పాపి ధర్మశాస్త్రము క్రిందకు తీసుకురాబడడు. కనుక దేవుని కృప మనలను మోషే ధర్మశాస్త్రము నుండి విడిపించెను.

"క్రీస్తునందు" విశ్వాసము ద్వారా నడుచువారి పట్ల దేవుని ఆలోచనల గూర్చి తప్ప ఐదవ అధ్యాయములో చివరి వచనము మరి ఏమియు చెప్పుటలేదు. మన విశ్వాస నేత్రమును బట్టి, అనుగ్రహములు మన జీవితములను అధిగమించుటను చూచెదము. మన గుణమును వృద్ధి చేసుకొనుటకై సహకరించుటకు శ్రమలు కూడా దేవుని నుండి వచ్చు అనుగ్రహములే. దేవుని అనుగ్రహము నీతిమంతునిపై యుంటుంది. దేవుని ఉగ్రత పాపులపై ఉంటుంది. కృపచేత దేవుడు తన నీతిని కృపావరముగా మనకు ఇచ్చియున్నాడు! దేవుడు మనలను నీతిమంతులుగా లెక్కిస్తున్నాడు.

మన ప్రార్థన విశ్వాససహితమైనదిగా ఉండనిద్దాం ఎందుకంటే దేవుడు తన కృపతో మన జీవితములను అధిగమించును. తన నీతికి ఆయన విశ్వాస్యత కొరకై దేవునికి వందనములు ఎందుకంటే ఆయన అనుగ్రహములను మనము కలిగియుండ గలము. దేవుని కుమారునివలె నిత్యము జీవించుటకును ఈ జీవితములో ఏలుటకును ఈ అనుగ్రహములను ఆయన ఉచితముగా ఇచ్చుచున్నాడు. యేసే మన ప్రభువగును గాక.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఆదాము క్రీస్తుకు ఎలా గురుతైయుండెను.
2. మన వాక్యభాగములో పౌలు చేసిన సరిపోలికను గూర్చి అరుదైనది ఏమిటి
3. ఈ అంత్యదినములను గూర్చి మరియు దేవుని కృపను గూర్చి విలక్షణమైనది ఏమిటి?
4. "ఆదాము నందు" మానవుడు పొందిన ప్రతి సమస్యను గూర్చి పౌలు చెప్పిన విషయము ఏమిటి?
5. రోమా 6:1లో పౌలు ఎందుకని ఆ మాట చెప్పాడు?
6. మానవాళిపై దేవుని శిక్షావిధిని తెచ్చుటకు ఎన్ని పాపపు చర్యలు జరిగెను?
7. ఆదాము యొక్క ఒక్క అతిక్రమ చర్యను అనేక అతిక్రమములు ఎందుకు వెంబడించెను?
8. మన వాక్య భాగములో పౌలు నిర్మించిన మరియు చివరిగా బయలుపరచిన ప్రత్యేకమైన వరము యొక్క పేరు తెలుపుము?
9. ఈ వరము క్రైస్తవులు ఏమి చేయుటకు శక్తినిచ్చును?
10. మన వాక్యభాగము నుండి ఏలుచున్న శక్తులను పేర్కొని ఒక్కొదానిని చర్చించుము?